www.impactmeasurement.co.in

Date : 12-Nov-2009 | Edition : Hyderabad | Page No.: 6 | Page Name: n.a. | Size: 53.61 sq. cm

Sector: FMCG | Circulation: 170000 | AVE: Rs.4395.81 | Frequency: Daily

Publication: Vaartha | Title: 'Star with Allu'

# Vaartha

## సందడి చేసిన అల్లు అర్జున్

**ప్రభాతవార్త, సిటీబ్యూరో**

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ తన తళుకుబెళుకులతో సందర్శకులను మైమరపించాడు. ఓ ప్రైవేట్ సంస్థ నిర్వహించిన 'స్టార్ విత్ అల్లు' కార్యక్రమంలో పాల్గొన్న ఈ సినీ హీరో అందర్నీ ఆకట్టుకున్నాడు. బంజారాహిల్స్‌లోని ఓ స్టార్ హోటల్‌లో జరిగిన స్టార్ విత్ అల్లు కార్యక్రమంలో ఆయన పాల్గొని అందర్నీ అలరించాడు.

రాష్ట్రంలోని యూత్ నుంచి డ్యాన్స్ టాలెంట్‌ను వెలికితీసేందుకు ప్రైవేట్ సంస్థ నిర్వహించిన పోటీలో ఏడుగురు విజేతలుగా నిలిచారు. 13 నగరాల నుంచి ఎంపికైన ఈవిజేతలను సినీ హీరో అల్లు అర్జున్ కలిసి పలకరించాడు. ఈ విజేతలు కొత్త మ్యూజిక్ వీడియో ఆల్బమ్‌లో అల్లు అర్జున్‌తో కలిసి స్టెప్పులు వేసేందుకు ప్రైవేట్ సంస్థ అవకాశం కల్పించనుండడం విశేషం. ఈ సందర్భంగా టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ యూత్‌లోని డ్యాన్స్ టాలెంట్‌ను ప్రోత్సహించేందుకు ఈ కాంటెస్ట్ తోడ్పడుతోందన్నారు.



© Vaartha | www.vaarttha.com